శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## అవమానాలు.. భరించలేక పార్టీ వీడుతున్నా



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** దేవరపాలెంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి బుధవారం తన నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్‌లో వైఎస్సార్‌సీపీ కోసం అహర్నిశలు పనిచేశానని కానీ వైసీపీ నాయకులు అవమానాలు, అవమానాలతో మనసుకు చాలా బాదేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే పార్టీ వదిలి వెళ్తున్నానని ఆయన అన్నారు. సామాన్య కార్యకర్తగా ఉన్న నన్ను వైఎస్సార్‌సీపీ పార్టీకి నేను చేసిన సేవలు గుర్తించి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్‌గా నియమించారు. పార్టీతో విభేధాల కారణంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పార్టీ మారిన వైసీపీ మీద ప్రేమతో నేను పార్టీ మారలేదన్నారు. విలువ లేని చోట తాను ఉండలేనని తెలిపారు. కార్యకర్తలకు అండగా నిలిచే నాయకుడే మాకు కావాలన్నారు. ఇటీవల టీడీపీ కార్యకర్త మృతి చెందితే చనిపోయిన కుటుంబాన్ని ఆదుకుంటానంటూ రూ.10లక్షల అర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లాంటి మంచి నాయకుడే మాకు కావాలన్నారు. వైఎస్సార్‌సీపీ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి వేమిరెడ్డి సురేందర్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు నెల్లూరు రూరల్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలకంగా ఉన్న చాలా మంది నాయకులు త్వరలోనే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడో సారి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారన్నారు.

## జాతీయ రహదారుల అంశంపై రాజ్యసభలో ప్రశ్నించిన వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యుడు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకించి నెల్లూరులో జాతీయ రహదారి అంశంపై ప్రశ్నలు వేశారు. ఆత్మకూరు, నెల్లూరు సెక్షన్ మధనయ 695.000 కిలో మీటర్ల నుంచి 741.950 కిలోమీటర్ల వరకు ఎన్‌హెచ్-67 పునరావాసం, నవీకరణకు రూ.297 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం పొందిన మాట వాస్తవమేనా..? ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే సుమారు రూ.40కోట్లు ఖర్చు చేశారనేది కూడా వాస్తవమేనా..? ప్రాజెక్టు తొలగించబడిందనేది వాస్తవం కాదా..? దానికి గల కారణాలు ఏమిటో తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర జాతీయ రహదారులు, రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆత్మకూరు- నెల్లూరు మధ్య ఎన్‌హెచ్-67లో 695.000 కిలోమీటర్ల నుంచి 741.950 కిలోమీటర్ల వరకు పునరావాసం, అప్‌గ్రేడేషన్ పనులను కేంద్ర మంత్రిత్వ శాఖ రూ.297 కోట్లతో 2014 అక్టోబర్‌లో మంజూరు చేసిన 2017 డిసెంబర్ 24న పూర్తి చేశామన్నారు. అయితే ఎన్‌హెచ్-16లో చుంచులూరు నుంచి గురివిందపూడి గ్రామం వరకు మరొక కారిడార్‌తో పాటు ప్రస్తుతం ఉన్న బద్వేల్ నుంచి చుంచులూరు వరకు నాలుగు లైన్ల రోడ్డు భారతమాల ప్రాజెక్టు(ఫేజ్-1) (ఇందులో బ్రౌన్ ఫీల్డ్-23.44 కి.మీ గ్రీన్ ఫీల్డ్-84-694) కింద చేర్చబడి కృష్ణపట్నం పోర్టుకు డైరెక్టుగా అనుసంధానం కొరకు అంగీకరించబడిందన్నారు. బద్వేలు- గురివిందపూడి-4 లేన్ల ప్రాజెక్టు కోసం భూసేకరణ నిమిత్తం రూ.37 కోట్లు ఖర్చు చేశామన్నారు. అయితే ఈ ప్రాజెక్టు తొలగించబడిందనేది అవాస్తవమని స్పష్టం చేశారు.

## దొరబాబు కుటుంబాన్ని పరామర్శించిన సోమిరెడ్డి



**తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** మండలంలోని కోడూరు పంచాయతీ, నడిమ పా లెంకు చెందిన టీడీపీ స్థానికనేత, పామంజి దొం ̃బాబు తండ్రి నరసింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మా జీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బుధ ̃వారం దొరబాబును పరామర్శించారు. దొరబాబు కుటుంబానికి సానుభూతి తెలిపారు. స్థానిక నేతలు కంజి సాయిరాం, భక్తాన్ని రామాంజనేయులు, ఆవుల మునిరత్నం, గంగాధర్ దండు వాసు, పామంజి రమణయ్య, అక్కం నాగూరు, బైనబోయిన శ్రీనివాసులు, బైనబోయిన సుధాకర్ పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియకు లబ్ధిదారులు సహకరించాలి



**కోవూరు, ఫిబ్రవరి7 ప్రభా తవార్త** : కోవూరు మండలం లోని ప్రధాన సచివాల యా ల్లో జగనన్న కాలనీల్లో ఇం టి నిర్మాణాలు ప్రారంభిం చిన లబ్దిదారులకు సంబం ధిత గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాగు తుందని, ఇందుకు లబ్ది దారులు సహకరించా లని డిప్యూటీ తహసీల్దార్ ఇలి యాజ్ తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని నాల్గవ సచివాలయం ప్రాం తంలో ప్రస్తుతం చేపడుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఉచితమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ కార్యదర్శి ఉన్నారు.

## పారదర్శకంగా జలజీవన్ మిషన్ పనులు



**కోవూరు, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో జీవో నెంబర్ 98 ప్రకారం పొదుపు గ్రూపుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంట్రాక్టుల కింద జలజీవన్ మిషన్ పనులను పారదర్శకంగా చేపట్టేలా తగు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని జలజీవన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ లవకుమార్ అన్నారు. కోవూరులోని సంఘమిత్ర సమావేశ మందిరంలో బుధవారం జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి పొదుపు గ్రూపు లీడర్లు, వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించాలన్నదే అ జలజీవన్ మిషన్ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ పనులకు సంబంధించి ఒక్కొక్క గ్రూపులో 11 మంది సభ్యులుగా ఉంటారని అందులో 9 మంది పొదుపు గ్రూపులు సభ్యులు కాగా.. అందులో ఒకరు ఇంజనీరింగ్ ఇసిస్టెంట్, మరొకరు పంచాయతీ కార్యదర్శి ఉంటారన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో జల సంఘం ఖాతాలను ప్రస్తుతం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, ఏపీఎం వెంకట స్వామిలు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాము, సౌరీ, వసంత, పద్మ, తదితరులు ఉన్నారు.

## వైభవంగా నందిశ్వరుడికి ప్రత్యేకాభిషేకాలు



**సంగం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** సంగంలోని కామాక్షిదేవి సంగమేశ్వరుని సన్నిధిలో నందిశ్వరుడికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నందిశ్వరుడికి చేస్తున్న అభిషేకాలును తిలకించి పరవశించారు. అనంతరం వేడుకగా పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# గ్రామజల సంఘాల ద్వారా జల్‌జీవన్ మిషన్ పనులు



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త** గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులను స్వయం సహాయక సంఘాల్లోని మహిళలతో ఏర్పాటైన గ్రామ జల సంఘాల ద్వారా చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జల్‌జీవన్ మిషన్, టెన్త్, ఇంటర్ పరీక్షలు ఏర్పాటు, జగనన్న ఆరోగ్య సురక్ష-2, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, స్మార్ట్‌కార్డుల పంపిణీ, ఆయుష్మాన్‌భారత్, ఈకెవైసీ, జగనన్నకు చెబుదాం, సచివాయలల్లో రిజిస్ట్రేషన్లు, చుక్కల భూములు, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో బుధవారం తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ పనులు విధివిధానాలపై ఈ నెల 10లోపు గ్రామ జలసంఘాలకు అవగాహన, శిక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జలసంఘాల ద్వారా చేపడుతున్న పనులకు అంచనాలు తయారు చేయాలని, ఆర్డబ్ల్యూస్ ఎస్ఈ, డిఈ నుండి సాంకేతిక అనుమతి పొందాలన్నారు. అలాగే జల సంఘాల పేరుతో బ్యాంక్ అకౌంట్లు ప్రారంభించి, ఈఈ అనుమతి పొందిన తర్వాత పనులను ప్రారంభించాలన్నారు. మార్చి నెలలో జరగనున్న ఇంటర్, టెన్త్ పరీక్షలకు ఏర్పాటు సకాలంలో చేపట్టాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేసి త్వరితగతిన అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై ఎంపిడిఓలు శ్రద్ధ పెట్టాలన్నారు.

ఈకేవైసీ త్వరగా పూర్తి చేసి కార్డుల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. జగన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. గతవారం 14 అర్జీలు రీఓపెన్ అయ్యాయని కలెక్టర్ చెప్పారు. అన్ని శాఖల హెచ్ఓడిలు, నోడల్ ఆఫీసర్లు, జగనన్నకు చెబుదాం అర్జీలను ప్రతిరోజు పరిశీలించి సరైన పద్ధతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు.

**రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయండి**

జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎంపిక చేసిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులకు సూచించారు. అలాగే ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ , చుక్కల భూములు, రీసర్వే తదితర పెండింగ్ రెవెన్యూ సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, హౌసింగ్, డ్వామా పీడీలు నాగరాజు, వెంకట్రావు, డిఇఓ గంగాభవాని, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మీకు నేను అండగా ఉంటా



**నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం** రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, అధికారంలోకి రాగానే మీకు అంగా ఉంటూ స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ హామీఇచ్చాడు. బుధవారం నగరంలోని కొరడావీధిలోని సింహపురి స్వర్ణకార కార్మిక పరస్పర సహాయ సహకార సంఘం కార్యాలయంలో, ఆ సంఘ నాయకులు 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నారాయణ పాల్గొని, కేకు కట్‌చేశారు. ఈ సందర్భంగా నారాయణని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్ణకార కార్మిక సంఘం 13 వసంతాలు పూర్తిచేసుకోవడం అభినందనీయమన్నాడు. కార్మికుల సమస్యలను అడిగితెలుసుకున్నాడు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రియాజ్, షాను, సురేంద్ర, సంఘ సభ్యులు, స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎంపిటిసికి అవమానం



**వింజమూరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరి ధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీలో ప్రధా నమంత్రి ఆవాస్‌యోజన పథకం లో గృహనిర్మాణాల జాప్యంపై స్థానిక ఎంపిటిసి సభ్యురాలు యాకసిరి భ వాని లబ్ధిదారులతో కలసి హౌసింగ్ కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ హౌసింగ్ ఇన్‌చార్జ్ డిఇ కనీసం కూర్చోమని చెప్పకుండానే కులంపేరు ఎత్తకుండా ఈసామాజిక వర్గం వారు అవగాహనా రాహిత్యంతో ఉం టారం టూ అవమానించారని ఎంపిటిసి సభ్యురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీకాలనీకి చెందిన వై.స రోజనమ్మ, రాజమ్మ, శేషమ్మలకు మంజూరైన ఇళ్ళ గురించి డిఇ ని అడగ్గా మీ సామాజికవర్గానికి అవగాహన లేదని, ఈపథకానికి సక్రమంగా బిల్లులు రావడం లేదని మీరు పొదుపు సంఘాల్లో సభ్యులుగా లేకపో వడంతో నిర్మాణ పనులు నత్తనడకన నడుసు_న్నాయన్నారు. ఇప్పటికైనా పొదుపు గ్రూపులను ఏర్పాటు చేసుకొని ఇళ్ళనిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని డిఇ తెలిపారు.

## ప్రచారం నిర్వహించిన బీజేపీ



**నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు పుట్టేటి సురేంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి, ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంతా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో మరోసారి ప్రభుత్వం ఏర్పాటును ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. ఏపీలో పనిచేయలేని, చేతకాని ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. వెంకటేశ్వరపురం వద్ద మూడవ బ్రిడ్జి నిర్మాణం, రామలింగాపురం ఫ్లైఓవర్ కేంద్రం నిర్మిస్తున్నా, వాటిని తామే నిర్మిస్తున్నట్లు వైసీపీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఆవిధంగా ప్రచారం చేసుకునే అర్హత వారికి లేదన్నారు. నగరంలోని రోడ్లు మరమ్మత్తులు చేయలేక అవస్థలు పడుతున్న వైసీపీ ప్రభుత్వం కేంద్ర చేయిసున్న పనులను తామే చేస్తున్నామని చెప్పడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ళ క్రితం రూ.1000కోట్లతో నగరానికి భూగర్భ డ్రైనేజీ, తాగునీటి కార్యక్రమానికి నిధులు ఇచ్చిందని వారు గుర్తుచేశారు. 95శాతం పూర్తిఅయి, మిగిలిన 5శాతం పనులను వైసీపీ ఇప్పటివరకు పూర్తిచేయలేకపోయిందని వారు విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధిపథంలో నడవాలంటే బీజేపీ అభ్యర్థులకు రానున్న ఎన్నికల్లో ఓట్లువేసి గెలిపించాలని కోరారు. గాంధీబొమ్మ కూడలి నుండి బోసుబొమ్మ కూడలి వరకు రోడ్డుపై వెళుతున్న వ్యక్తులను, దుకాణాల యజమానులు, అక్కడ పనిచేస్తున్నవారిని అడిగి సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భారీసంఖ్యలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు ఎన్నికల శిక్షణ తరగతులు

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త** ఈ నెల 8,9తేదీల్లో అసెంబ్లీ నియోజకవర్గస్థాయి మాస్టర్ ట్రైనర్లకు జిల్లాలో ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఉదయం 9:30గంటల నఉండి సాయంత్రం 5:30గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నోడల్ అధికారులుగా నియమించబడిన జిల్లా అధికారులు తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

# జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలి

**కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో జగనన్నను మళ్లీ మఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కావలి పట్టణంలోని 13వ వార్డులో ఎమ్మెల్యే వైసిపి నేతలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయనకు ఈ వార్డులో జనం అడుగడుగునా సత్కరిస్తూ స్వాగతం పలికారు.

ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. జగనన్న సంక్షేమ పథకాల ఫలాలు అంది వుంటే మరోసారి జగనన్నకు ఓటు వేయాలన్నారు. ఈ ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు.

కావలి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తు న్నా నన్నారు. టిడిపి నేతల మోసపు మాటలకు మోసపోవద్దన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడు తు న్నామన్నారు. జగనన్నను, నన్ను గెలిపించాలని ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సి.సి రోడ్డు నిర్మాణంపై వివాదం

**జలదంకి, ఫిబ్రవరి7, ప్రభాతవార్తః** జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెంలో సిమెంట్‌రోడ్ నిర్మాణంపై వివాదం నెలకొంది. పైప్రాంత నివాసాలవారు రోడ్‌వేస్తే మావీధులలోని నీరు క్రిందికి వెళ్ళేమార్గ వుండదని ఫలితంగ మేము మురుగుతో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందనిఅభ్యంతరం వ్యక్తంచేస్తు న్నా రు. అదికార పార్టీ నేతలేమో ఏఇబ్బందులు తలెత్తవు నిర్మాణం చేపట్టాల్సిందేనని పట్టుబడుతున్నారు. దీంతో సమస్య జటిలమై సంబందితశాఖ అదికారులకు తలలు పట్టుకుంటున్నారు. గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద రోడ్ నిర్మాణం చేపట్టవలసివుంది. అయితే దీనికి పైప్రాంతవాసులు ససేమిరా అంటు న్నారు. ఎందు కంటే బజారులో నీరు సాఫీగ క్రిందికి వెళ్ళవు స్టార్టింగ్ పాయింట్ లోలెవల్‌వుంది



కావున మాకిబ్బందని వారి అభ్యంతరం. దీంతో అదికారులు గ్రామానికి వెళ్ళారు. నచ్చజెప్పే ప్రయత్నం చేశారు అయినా సాను కూలత లభించలేదు ఎవరికివారు భీష్మించుకున్నారు. అసలు గతంలో నిర్మించిన సిమెంటురోడ్డేకదా అదేమైన దెబ్బతినివుంటే పట్టుబట్టి మరలా నిర్మాణం చేపట్టవచ్చు రోడ్ బాగా వున్నపుడు అంత పట్టుదల ఎందుకని కొందరు ప్రశ్నిస్తుండడం గమనార్హం. సరే అదికార పార్టీ వారి వత్తిడని అదికారులు కొలతలు తీశారు. మొత్తం 112 మీటర్ల పొడవు, 12 అడుగుల వెడల్పు రోడ్‌ని వెడల్పు పది అడుగులకు కుదించిఇరువైపుల ఒక్కో అడుగు వదిలివేస్తే నీరు వెళ్ళే మార్గం వుంటుందని అదికారులంటున్నారు. అంత బలవంతం దేనికి డ్రైనేజి కాలువలు ఏర్పాటుచేయండి మాకు సమ్మతమేనని పైప్రాంతం వారు మెలికపెడుతున్నారు. ఎలోగోల నిర్మాణం చేపట్టి చేతులు దులుపుకుంటే రేపు ఇక్కట్లు పడేది తామని కావున మురుగు కిందికి వెళ్ళే చర్యలు చేపడితే సమ్మ తమని మహిళలు అంటున్నారు. దీనిపై ఏకాభిప్రాయం కుదరక ఏంచేయాలో తెలియని పరిస్తితి అదికా రులది. మరి సమస్యను ఎలాపరిష్కరిస్తారో వేచి చూడాలని గ్రామస్తులు ఆశక్తిరి కనపరుస్తుండడం గమనార్హం.

## ఒపిఎస్ అమలు చేసేవారికే మా ఓటు




**కలువాయి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఓట్ ఫర్ ఓపిఎస్ అనే నినాదంతో పాత పెన్షన్ పునర్దుదరణ రాజకీయా అజెండా కావాలని ఆకాంక్షిస్తు యూనియన్ పెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు బుధవారం మండలంలోని యుటిఎప్‌నేతలు ఓట్ పర్ ఒపిఎస్ అనే పోస్టర్లు ఆవిష్కరించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ సందర్బంగా పోస్టర్లు అంటించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతు అధికారం చేపట్టిన వారం రోజులలోనే సిపిఎస్ రద్దు చేస్తామని గత ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చినహామిని విస్మరించారని వారు అన్నారు.ప్రస్తుతం సిపిఎస్ బదులుగా తీసుకొని వచ్చిన జిపిఎస్ వలన ఎటువంటి ఉపయోగం లేదని వారు తెలిపారు.రానున్న ఎన్నికలలో ఒపిఎస్ సాదనే అజెండా చేయాలని అన్ని రాజకీయ పక్షాల నాయకులను మండల జిల్లా రాష్ట్ర స్దాయిలో కలుస్తామని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో యుటిఎప్ జిల్లా కార్యదర్శి రవిబాబు,కలువాయి మండల యుటిఎప్ అద్యక్షులు చల్లా మల్లికార్జునరెడ్డి,ప్రధానకార్యదర్శి బొలిగర్ల మస్తాన్‌బాబు,ఎప్‌డబ్ల్యూ ఎప్ జిల్లా కార్యదర్శి కె సుధాకర్, వి .కృష్ణయ్య, జి .రాధాకృష్ణా,యు లక్ష్మీనారాయణ,కె పెంచలయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు వజ్రాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ



**మనుబోలు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం కొత్త తహశీల్దార్ డి.చిరంజీవి బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న డీటీ శివకృష్ణయ్య రిలీవ్ అవుతూ చిరంజీవికి బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు కలెక్టర్ ఆఫీసులో ఏవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న చిరంజీవిని మనుబోలు తహశీల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని శివకృష్ణయ్య పరిచయం చేశారు.

## చాగణం మాజీ సర్పంచ్ సుబ్బరాఘవరెడ్డి మృతి

**సైదాపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చాగణం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుబ్బరాఘవరెడ్డి(80) మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయన చాగణం పంచాయతీ గ్రామ సర్పంచ్‌గా గతంలో పని చేశారు. వృద్ధ వయస్సు రీత్యా మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయన మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీడీపీ నాయకులు కందాటి దయాకర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, నలమారు వెంకటేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, హరినాథ్‌రెడ్డిలు నివాళులర్పించారు.

## జలజీవన్‌మిషన్ పథకంపై సమీక్షా సమావేశం



**వింజమూరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో జలజీవన్‌మిషన్‌పథకంపై ఎంపిడిఒ రాజేష్‌బాబు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్‌శర్మ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జలజీవన్‌మిషన్ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు గ్రామ జలసంఘాల కమిటీలను ఏర్పాటు చేస్తారన్నారు. 11మంది సభ్యులతో పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ , మరో 9మంది వెలుగు సిబ్బందితో కమిటీలను ఏర్పాటు చేసి నిర్మాణపనులను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. స్వచ్ఛ మంచినీటి గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామ జలసంఘ కమిటీలతో త్వరలోనే బ్యాంక్ అకౌంట్‌లు ఓపెన్‌చేయించి పనులు ప్రారంభిస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఎఇ వరప్రసాద్, వెలుగు సిబ్బంది , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లి పంచాయతీ అత్యవసర సమావేశం



**వింజమూరు ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పాలకవర్గం బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి మాధవనగర్ పాఠశాల సమీపంలో జరుగుతున్న వాటర్ ప్లాంట్ నిర్మాణపనులకు ప్లాంట్ ఏర్పాటుకు మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు అనుమతి నిరాకరించినట్లు కార్యదర్శి ప్రసన్నకుమార్ తెలిపారు. ఈసమావేశంలో వార్డు సభ్యురాలు ఈశ్వరమ్మ, పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ నీడ స్వచ్ఛందసంస్థకు ప్రభుత్వం మంజూరు చేసిన స్థలం గ్రామ ప్రయోజనాలకు అవసరమై ఉన్నందున అక్కడ నిర్మాణం చేపట్టరాదని సూచించారు. వార్డు సభ్యులు కూడా వాటర్‌ప్లాంట్ నిర్మాణం ఆపివేయాలని సూచించడంతో సర్పంచ్ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ మధు లు మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు అనుమతిని నిరాకరిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## చాకలికొండలో ఉచిత వైద్య శిబిరం



**వింజమూరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త :** వింజమూరు మండలం చాకలికొండ రామాలయం వద్ద బుధవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవిని ఆరోగ్యరథం ద్వారా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అనారోగ్య సమస్యలున్నవారు ఈశిబిరానికి వచ్చి ఉచిత వైద్య పరిక్షలు చేయించుకొని మందులను ఉచితంగా పొందారు. సంజీవిని ఆరోగ్యరథం ద్వారా అందుతున్న వైద్యసేవల గురించి సురేష్, సునీల్ గ్రామస్తులనడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సిఇఒ కాకర్ల వెంకట్, స్థానిక నాయకులు కూనల వెంకటేశ్వర్లు, మబ్బు బుజ్జయ్య, డబ్బుగొట్టు జనార్ధన్, దిండు మహేష్, ఉప్పురెట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత కావ్యను కలిసి సత్కరించిన వైశ్య యువ వ్యాపారవేత్తలు



**కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని ఆయన నివాసంలో పట్టణంలోని పలు ట్రేడ్‌లకు సంబంధించిన యువ వ్యాపారవేత్తలు కలిశారు. దుశ్శాలువాలతో, పూలబొకెలతో ఘనంగా సత్కరించారు. రానున్న ఎన్నికలలో మీ గెలుపే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తామన్నారు. వ్యాపారస్తులకు ఎల్లవేళలా అండగా వుంటానని టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. భద్రత కల్పిస్తానన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. పలు ట్రేడ్‌లకు సంబంధించిన ఓరుగంటి రామకృష్ణ, వేమా రమేష్, పేటేటి రమణ, మొగళ్లపల్లి రాజా, గాదంశెట్టి ప్రసాద్, రియల్టర్ మునగా మురళి, ఓరుగంటి రవి, చెన్నా కొండలరావు, రైస్ కిషోర్, గునుపూడి సురేష్, గుర్రం సురేష్, చెన్నైకు చెందిన టంగుటూరి సురేష్, మోడరన్ స్టోర్స్ నరసింహారావు, పోతుగంటి శ్రీకాంత్, తటవర్తి రమేష్, తటవర్తి వాసు, తదితర వైశ్య యువవ్యాపారవేత్తలు కలిసి మద్దతు ఇచ్చారు. ఎక్కువుగా వైశ్య యువవ్యాపారవేత్తలు పోటీలు పడుతూ టిడిపి నేత కావ్యను కలిసి మద్దతు ఇవ్వడంతో చర్చనీయాంశమైంది.

## అంబేద్కర్ కాలనీ వాసులకు ఇళ్ళ పట్టాలు అందజేస్తాం



**కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కావలి పట్టణ 11వ వార్డులోని అంబేద్కర్ కాలనీ, మోడల్ కాలనీవాసులకు ఇళ్ల పట్టాలు అందజేస్తానని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడం ఖాయమన్నారు. ఈ వార్డు సమస్యలను పరిష్కరిస్తానన్నారు. 11వ వార్డు కాలనీవాసులు కావ్యను ఘనంగా సత్కరించారు.పట్టణంలోని పలు వార్డుల ప్రజలు కావ్య కృష్ణారెడ్డిని బొకెలతో, గజమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరిని ఆయన ఆప్యాయతగా పలకరిస్తున్నారు. అన్ని వర్గాల వారికి అండగా వుంటానని హామీ ఇచ్చారు.

## బదిలీ అయిన తహశీల్దార్‌కు వీడ్కోలు



**మనుబోలు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** మనుబోలు తహశీల్దార్ శివకృష్ణయ్యకు రెవెన్యూ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేస్తున్న శివకృష్ణయ్యను పొదలకూరు తహశీల్దార్ కార్యాలయానికి డీటీగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా కార్యాయల సిబ్బంది శివకృష్ణయ్యకు ఘనంగా వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేసుకున్న ప్రయత్నంలో బాణసంచా కాల్చి దూమ్‌దామ్‌గా నిర్వహించారు. స్థానిక కోదండ రామపురంలో ఆంధ్ర విలాస్ హోటల్ యజమాని రాము ప్రత్యేకంగా బాణసంచా తెప్పించి కార్యాలయ ఆవరణలో దూమ్‌దామ్‌గా కాల్చి హడావుడి చేశారు. ఈ విధంగా ఒక తహశీల్దార్‌కు ఇంత పెద్ద ఎత్తున వీడ్కోలు పలకడం ఇదే మొదటి సారి. డీటీ శ్రీకాంత్,ఆర్ఐ శివ, సీనియర్ అసిస్టెంట్ అమీర్‌భాషా, జూనియర్ అసిస్టెంట్ బాబు, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో నాగార్జునరెడ్డి, బుజ్జయ్య, భగవాన్, వెంకయ్య, నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదే సమయంలో జట్లకొండూరు ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ యాదవ్ బదిలీపై వెళ్తున్న శివకృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలిపి మనుబోలు తహశీల్దార్ కార్యాలయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## మత్తు పదార్ధాలను నిర్మూలించి ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం



**కావలి రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** మత్తుపదార్ధాలను నిర్మూలించి ఉత్తమ సమాజాన్ని నిర్మించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని జమాయితే ఇస్లామి హింద్ కావలి శాఖ బాధ్యులు తెలిపారు. కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లోని జమాతే కార్యాలయంలో బుధవారం సుందర సమాజ నిర్మాణం మత్తు పదార్ధాల నిర్మూలనతోనే సాధ్యమని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జమాయితే ఇస్లామి హింద్ బాధ్యులు మాట్లాడుతూ గత కొంతకాలంగా సమాజంలో ప్రత్యేకించి యువకులలో మత్తు మందు, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వాడకం ఎక్కువయ్యాయని తెలిపారు. ఈ పరిస్థితిలో తమ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా రా జకీయ చట్టపరమైన, విద్య, వైద్యపరంగా సమాజాన్ని జాగృత పరిచేందుకు ఈ నెల 8 నుండి 18వ తేది వరకు ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ, స్కూల్ పిల్లలకు వ్యాసరచన పోటీలు, కౌన్సిలింగ్, సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సభ్యులు మహబూబ్‌బాషా, సయ్యద్ జిలాని, యం.డి.రఫి, ఆబిద్, చాంద్‌బాషా, మహిళా సభ్యులు ఫాతిమా, షాహిన తదితరులు పాల్గొన్నారు.

## విషజర్వాలతో అల్లాడుతున్న ఏరుకొల్లు,...



దుత్తలూరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త దుత్తలూరు మండలంలోని ఏరుకొల్లు గ్రామంలో గత కొద్ది రోజులుగా గ్రామంలోని ప్రజలు విషజ్వరాలతో అల్లాడుతున్నారు.ప్రతి ఇంటికి ఇద్దరు లేకు,ముగ్గురు విష జ్వరాల భారిన పడి మంచమెక్కుతున్నారు.గ్రామంలో ఎక్కడ చూసినా ఇండ్ల మధ్యలోనే పేడదిబ్బలు,ఎక్కడపడితే అక్కడ మురుగునీరు నిల్వ ఉండటంతో ఈ విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని,అధికారులు ఎటువంటి నివారణ చర్యలు చేపట్టకపోగా గ్రామ సచివాలయ అధికారులు ఎవ్వరూ కూడా కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా వేయలేని స్థితిలో సచివాలయ వ్యవస్థ ఉందని,అంతేకాకుండా మా గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలని,మా గ్రామాలకు రావద్దని ఆ గ్రామస్తులు చెబుతున్నారు.పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టకపోగా ఉన్నతాధికారులు ఎవరూ కూడా పట్టించుకోకపోవడంతో ఆవేదన చెందుతున్న గ్రామసులు,మండలం అధికారులు మా గ్రామాన్ని పట్టించుకోండి మహాప్రభో అంటూ విన్నవించుకుంటున్నారు.

# కావలి ఎమ్మెల్యే వత్తిడులతో పోలీసులు అట్రాసిటీ కేసులు నిర్వీర్యం




**కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోలీసులపై వత్తిడులు తెచ్చి అట్రాసిటీ కేసుల్ని నిర్వీర్యం చేస్తున్నారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ప్రతి అట్రాసిటీ కేసులో పోలీసులపై వత్తిడి తెచ్చి కేసును కట్టనీయకుండా చేస్తున్నారని తెలిపారు. గత నెల 23వ తేది బట్రకాగొల్లులో యానాది కులస్తుడు చేవూరు సురేష్‌పై అదే గ్రామానికి చెందిన కొందరు దాడి చేశారన్నారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడన్నారు. అయినా అల్లూరు ఎస్ఐ అట్రాసిటీ కేసు కట్టలేదన్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎమ్మెల్యే వత్తిడి వల్ల కేసును కట్టడం లేదని పోలీసులు తెలిపారన్నారు. రాజకీయ వత్తిడిని తాము తట్టుకోలేకపోతున్నామని అల్లూరు ఎస్ఐ చెప్పాడన్నారు. జనవరి 24వ తేది ఇస్కపల్లి గ్రామానికి చెందిన గాలి నివాజ్ దళితుల్ని తన్ని తరిమికొట్టారన్నారు. అయినా కేసు కట్టలేదన్నారు. ఇది ఎంతవరకు న్యాయమన్నారు. పేద వర్గాలకు ద్రోహం చేస్తున్నారన్నారు. కావలి ఎమ్మెల్యే అట్రాసిటీ కేసును నీరుగారుస్తున్నారన్నారు. 500 రూపాయలు ఇస్తే దళిత, గిరిజనులు ఓట్లు వేస్తారని చెప్పడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు బాబు, చౌటూరి వెంకట రత్నం, ఎమ్మార్పీఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, గాలి రాజా, డాక్టర్ వేణుగోపాల, కాకి మల్లి, మస్తానయ్య, ముక్కు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు తహశీల్దార్‌గా పదవిబాధ్యతలు చేపట్టిన కె.రవిబాబు



**ఉలవపాడు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం నూతన తహశీల్దార్‌గా కె.రవి బాబు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య,సర్వేయర్ శ్రీనివాసరావు,డీ సర్వే డిటి రాము,వీఆర్వోలు,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## మర్రిపాడు తహసిల్దార్‌గా పి.సీతారత్నం



**మర్రిపాడు ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** మర్రిపాడు మండల తహసిల్దార్‌గా పి.సీతారత్నం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల కలెక్టరేట్‌లో సూపర్నెంట్‌గా పనిచేస్తున్న ఆమె ఎన్నికల మార్పుల్లో భాగంగా మర్రిపాడు తహసిల్దార్‌గా నియమితులయ్యారు. ఇన్‌చార్జ్ తహసిల్దార్‌గా పనిచేస్తున్న పి.ఆనందరావ్ బుచ్చిరెడ్డిపాళెంకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలోసీతారామపురం డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న షాహీనాబేగం మర్రిపాడు డిప్యూటీతహసిల్దార్‌గా నియ మితుల య్యారు. ఈమేరకు జిల్లా కలెక్టర్‌ఉత్తర్వులు జారీ చేశారు.

## రైతు భరోసా కేంద్రాలు పరిశీలన

**సైదాపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలిచేడు, తురిమెర్ల గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకున్న రైతులు ఫిబ్రవరి 15 లోపు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని ఆమె సూచించారు. ఆమెతో పాటు పంచాయతీ కార్యదర్శి జిలాని బేగ్ తదితరులు ఉన్నారు.

## వైసిపి ప్రభుత్వంతో ప్రజలు విసిగి పోయారు



**బుచ్చి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం పట్ల ప్రజలు విగిసిపోయి వున్నారని కోవూరు నియోజకర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి స్పష్టం చేశారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 3,4 వార్డులలో జరిగిన ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్ ఇంట్లో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌కి ఒక్క పరిశ్రమ కూడా రావడం లేదని,ఉన్న పరిశ్రమలు కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లి పోతున్నాయని ఆయన విమర్శించారు. మన రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే ముఖ్యమంత్రికి,మంత్రులకు,ఎమ్మెల్యేలకి లంచాలు ఇవ్వాలి దీంతో బయపడి ఏ కంపెనీ ఆంధ్రరాష్ట్రానికి రావడం లేదు. ఉన్న కంపెనీలు కూడా ఇతర రాష్టలకు తరలిపోతున్నాయని ఆయన విమర్శించారు. జగన్‌మోన్‌రెడ్డి ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి బాత్‌రూం 55 లక్షలతో విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌ని గంజాయి ప్రదేశ్‌గా మార్చి వేశారని విమర్శించారు. అన్ని విదాల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యువత గంజాయికి అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకుంటుందని అన్నారు. యువతకు ఒక్క ఉద్యోగం రావ డం లేదని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు తప్పకుండా ఉద్యోగాలు ఇస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మండలపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా బిసి సంఘం నాయకులు బత్తలహరికృష్ణా,వింజం రామానాయుడు,దుగ్గిశెట్టి హరినాద్,రవి,దశరద్‌కుమార్,మైనార్టీనాయకులు సర్దార్,ఎండి .మొహుద్దీన్,వింజం మహేష్‌నాయుడు, సొల్లేటి ప్రబాకర్, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, దళితనాయకుడు ఉసురుపాటి ప్రసాద్,పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## వ్యవసాయ శాఖాధికారుల పర్యటన



**బిట్రగుంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** బో గోలు మండలంలోని నాగులవరం రైతు భరోసా కేంద్రంలో బుధవారం ఆత్మ సం చాలకులు జి.శివన్నారాయణ, జిల్లా వన రుల కేంద్రం ఎడిఎ జి.లక్ష్మిమాధవిలు రైతులతో సమావేశమయ్యారు. ఈ సమా వేశంలో వారు మాట్లాడుతూ వరి, వేరుశనగ పంటలకు ఆశిస్తున్న దోమ తెగుళ్ళు గురించి వివరించి వాటి నివారణకు తీసు కోవాల్సిన మందులు గురించి అవగాహన కల్పించారు. వరి, వేరుశనగలో వచ్చే కలు పు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎస్.విజయలక్ష్మి, అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో కండ్లగుంట లక్షిత జన్మదిన వేడుకలు

**బిట్రగుంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో బుధవారం నాగులవరం గ్రామానికి చెందిన సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు మనుమరాలు కండ్లగుంట లక్ష్మిత జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదరణ కేంద్రంలో పిల్లలకు భోజనం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఆదరణ కేంద్రంలో నిర్వాహకులు సింహాద్రరావు దంపతులు చేస్తున్న సేవలను కండ్లగుంట అభినందించి తనవంతు సహాయ సహకారాలు ఈ కేంద్రానికి అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ కె.సింహాద్రిరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బాప్టిస్ట్ చర్చి వార్షికోత్సవం



**బిట్రగుంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటలోని ప్లాటినం తెలుగు బాప్టిస్ట్ చర్చి 94వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. చర్చి సంఘ కాపరి డి.దేవదానం ఆధ్వర్యంలో జరిగిన ఈ వార్షికోత్సవంలో సందేశాన్ని వినిపించారు. అనంతరం పేదలకు అన్నదానం, వస్త్రదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు ఎ.మనోహర్, ధన్‌రాజ్, యం.చంద్రహాస్, నాగరాజు, ఎల్.సుధీర్‌కుమార్, స్టీఫెన్ మార్క్‌తో పాటు మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## పిసిసి అధికార ప్రతినిధి నియామకం పట్ల హర్షం

**బిట్రగుంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటకు చెందిన లేళ్ళ సురేష్‌బాబుని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రెండోసారి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి లాలం వెంకటేశ్వరు, అంతోనిరాజ్, జహీర్‌లు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలను గుర్తించినందుకు పిసిసికి కృతజ్ఞతలు తెలిపారు.

## 2వ వార్డులో సుధాకరన్న మాట ఇంటింటికి సుగుణమ్మ బాట



**కావలి రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 2వ వార్డులో బుధవారం పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుధాకరన్న మాట ఇంటింటికి సుగుణమ్మ బాట కార్యక్రమం 5వ రోజుకు చేరింది. పసుపులేటి సుగుణమ్మకు వార్డు ప్రజలు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఇంటికి సుగుణమ్మ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ రానున్న ఎన్నికలలో తమకు సహకరించాలని కోరారు. కావలి అభివృద్ధికి అందరి సహకారం కావాలన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలంటే రానున్న ఎన్నికలలో పసుపులేటి సుధాకర్‌ను ఆదరించి అండగా వుండి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పసుపులేటి సుధాకర్ చేసిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పసుపులేటి సుగుణమ్మను దుశ్శాలువాలతో వార్డు ప్రజలు సత్కరించారు. పసుపులేటి టీం సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలలో మూఢ నమ్మకాలను పారద్రోలాలి




**కావలి రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** ప్రజ లలో, విద్యార్థులలో మూఢ నమ్మకాలను పారద్రోలడానికి,శాస్త్రీయ దృక్పదం వైపు మరల్చడానికి సైన్స్ వారోత్సవాలు ఎంతగానో ఉపయోగపడ తా యని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ శాఖ గౌర వాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు.జెవివి కా వలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేది జరిగే జనవిజ్ఞాన వేదిక సైన్స్ వారోత్సవాలకు సం బంధించి బుధవారం విస్తృత కార్యవర్గ సమావేశం కావలి రవి నర్సింగ్ హోమ్‌లో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 28వ తేది జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైస్కూలు విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 6.7 తరగతి విద్యార్థులను జూనియర్లుగా, 8,9,10 తరగతి విద్యార్థులను సీనియర్లుగా విభజించి పోటీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సైన్స్ వారోత్సవాలకు అన్ని హైస్కూలు యాజమాన్యాలు, ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ నెల 13వ తేది జెవివి ఆధ్వర్యంలో కావలి విశ్వోదయ బాలుర హైస్కూలు వద్ద కళాజాత యాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ జాతాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాధ్, కోశాధికారి టి.సుబ్బరాయశర్మ, జిల్లా కార్యదర్శి పాపిశెట్టి జానకిరాం, జి.కళ్యాణి, వేములపాటి మాధవ, ఉపాధ్యక్షులు శ్రీకర్ల వెంకయ్య,సి.కల్లయ్య, సహాయ కార్యదర్శులు సి.హెచ్.శారద, గాదిరెడ్డి మురళి, గుణకల శివయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డిని కలిసిన మత్స్యకార గ్రామాల కాపులు



**కావలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డిని ఆయన నివాసంలో బుధవారం మత్స్యకార గ్రామాల కాపులు తరలివెళ్లి సత్కరించారు. కావలి నియోజకవర్గంలోని మత్స్యకార నేతలతో కావ్య నివాసం సందడిగా మారింది. రానున్న ఎన్నికలలో కావ్య కృష్ణారెడ్డిని గెలిపించుకుంటామని మత్స్యకార కాపులు తెలిపారు. మత్స్యకార గ్రామాలలో అనేక సమస్యలు వున్నాయని టిడిపి, జనసేన పార్టీల ప్రభుత్వంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కావ్య కృష్ణారెడ్డి హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. మత్స్యకార నేతల్ని ఆయన పేరుపేరున ఆప్యాయంగా పలకరించారు. మత్స్యకారులకు ఎల్లవేళలా అండగా వుంటానని కావ్య తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల కాపులు, మత్స్యకారులు తరలివచ్చి కావ్యను అభినందనలతో ముంచెత్తారు.

## లోడు ఉన్నచోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు



**నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం** వేసవి కాలం వస్తున్న తరుణంలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉన్న, అధికలోడు ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ సోమశేఖర్‌రెడ్డి తెలిపాడు. బుధవారం నగరంలోని విద్యుత్‌భవన్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టౌన్ కార్యాలయంలో సోమశేఖర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు బివినగర్, హరనాథ్‌పురం, కోటమిట్ట, డొకన్‌రోడ్డు సెక్షన్స్‌లలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేయడం జరిగిందన్నాడు. ఇప్పటివరకు 6 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు చేశామని, త్వరలోనే అన్ని సెక్షన్స్‌లో కూడా ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపాడు. వాటి ఖర్చు సుమారు రూ.25లక్షలని చెప్పాడు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు సహకరించిన ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు, జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వి విజయన్‌కి సోమశేఖర్‌రెడ్డి ధన్యవాదాలుతెలియచేశాడు.వినియోగదారులు విద్యుత్‌కు సంబం ధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా 91333 31912 వాట్సాప్ నెంబర్‌కు వాట్సప్ చేయవచ్చని వెల్లడించాడు.

## రాజకీయ పార్టీలతో సమావేశం



**ఉదయగిరి,ఫిబ్రవరి7,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నెహ్రూబాబు ఆర్ఓ రాజారమేష్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు,బిఎల్ఓలు,వీఆర్వోలు,పంచాయతీ కార్యదర్శులు హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నెహ్రూబాబు మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన నూతన ఓటర్ల జాబితాలో తప్పులు ఏవైనా ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు.తప్పులు ఏమైనా ఉండి ఓటర్లు సరిచేసుకోవాలనుకుంటే బిఎల్ఓల ద్వారా ఎన్నికల నాటికి ఓటర్ల జాబితాలు సరిచేస్తారని ఆయన తెలియజేశారు.బూత్‌లెవల్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లోని పరిస్థితులను తమ దృష్టికి తీసుకుని రావాలని,ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉందని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలు ప్రజలకు అందేలా చూడండి




**సీతారామపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవచేసి వాటిలబ్ధిని ప్రజలు పొందేలా చూడాలని ఎంపిడిఓ అబ్దుల్‌కలాం ఆజాద్ పేర్కొన్నారు. బుధవారం స్దానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లువిఆర్ఓలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయుష్మాను భారత్ ఆరోగ్య శ్రీకార్డులను లబ్దిదారులకు పంపిణిచేయాలని అదే విధంగా ఇంటి పట్టాల రిజిష్టేషన్ ప్రక్రియను త్వరతగతిని పూర్తి చేయాలని సూచించారు.ఒపిఆడ్‌డి భార్గవి,సచివాలయంసిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి



**సంగం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** సంగంలోని సచివాలయాన్ని తహసిల్దారు రమాదేవి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జగనన్న ఇండ్ల స్దలాల రిజిష్టేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట డిప్యూటి తహసిల్దారు ప్రవీణ్ కుమార్,సచివాలయం సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కోవూరు, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** చిన్నారుల ఆరోగ్య సంక్షరణకు గానూ కోవూరు మండలంలో ఈ నెల 9న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నులిపురుగుల కార్యక్రమంపై వైద్య, ఆరోగ్య, విద్య, ఐసీడీఎస్ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ ఈ నులిపురుగుల నివారణకు గానూ ఆల్ బెండజోల్ మాత్రలను తప్పక వేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మాత్రలు పిల్లల్లో రక్తహీనత నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కోవూరు మండలంలోని ప్రభుత్వ , ప్రైవేట్ పాంశాలల్లోనూ, కళాశాలల్లోనూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి విద్యార్థి ఈ నులిపురుగుల నివారణ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఈ మాత్రలను భోజనం తర్వాత మాత్రమే మింగించేలా తగు చర్యలు తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్న లక్ష్మి, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, ఎంపీహెచ్ఎస్ ఇలియాజ్, ఎంఐసీ పుష్ప, తదితరులు ఉన్నారు.

## కంప్యూటీకరణకు రైతులు సహకరించాలి



**కోవూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పడుగుపాడు సహకార సొసైటీ కార్యాలయంలో ప్రస్తుతం కంప్యూటీకరణ కార్యక్రమం జరుగుతుందని ఇందుకు సొసైటీలో సభ్యులుగా ఉన్న రైతులు పూర్తిగా సహకరించాలని పడుగుపాడు సహకార సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. స్థానిక శాంతి నగర్‌లో ఉన్న సొసైటీ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో సభ్యులుగా ఉన్న రైతులు కంప్యూటీకరణ కొరకు గానూ తమ ఆధార్ కార్డు, పొలంకు సంబంధించిన జెరాక్స్ కాపీలు, పాన్‌కార్డు జెరాక్స్ కాపీలను ఐదు రోజులులోగా సొసైటీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ప్రస్తుతం సొసైటీకి సంబంధించిన బ్యాంక్‌లో ఇప్పటి వరకు బంగారు రుణాలపై 7 కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా సొసైటీ ప్రాంగణంలో ఈ నెల 15వ తేదిన 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణ పనులను ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. అదేవిధంగా సొసైటీకి సంబంధించి పాటూరు, పోతిరెడ్డిపాలెం, వేగూరు , చెర్లోపాలెం గ్రామాల్లో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉన్నాయని, రైతులు ఎవరైనా ఈ గోదాములు బాడుగకు కావాలంటే సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. సొసైటీ అధికార సిబ్బంది సహకారం, వాటాదారులైన రైతుల చొరవతో ప్రస్తుతం పడుగుపాడు సొసైటీ జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పాలక వర్గాన్ని మరో 6 నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నుంచి బుధవారం ఆదేశాలు రావడం జరిగిందన్నారు. అదేవిధంగా సొసైటీ చైర్మన్ డైరెక్టర్ల చొరవ, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాలతో సొసైటీకి సంబంధించి ఇనమడుగు గ్రామంలో ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పూర్తికావడం జరిగిందన్నారు. త్వరలోనే వీటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కోవూరు సహకార బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సొసైటీ డైరెక్టర్లు జనార్ధన్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్‌లో వస్తున్న నూతన సాంకేతిక పద్దతులపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో వస్తున్న నూతన విషయాలపై విద్యార్థుల్లో మరింత అవగాహన పెంచేందుకే ఇటువంటి సదస్సులను కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు కూడా ఈ సదస్సును పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్రకుమార్, ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, ఎస్. రవికుమార్, సమన్వయకర్తలు ఎం. శివనాగమణి, ఆర్. దీప్తి, తదితరులు ఉన్నారు.

## కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**కోవూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** కోవూరు మండలం లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఎత్తు, బరువు తప్పని సరిగా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరు పంచా యతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాల్లో బుధవారం గర్భవతులకు, బాలిం తలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఆహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త కేంద్రాల పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకునేలా తగు చొరవ తీసుకోవాల న్నా రు. కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కాకుం డా చిన్నారులకుఆట,పాటలతో కూడిన విద్యను అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.పీఆర్‌కాలనీ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష అద్భుతమైన కార్యక్రమం



**బుచ్చి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కార్యాలయం నందు 6 వవార్డుకు సంబందించి జగనన్న సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు ప్రజలందరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపీణి చేశారు. కమీషనర్ రమణబాబు, అసిస్టెంట్ డిఎంఅండ్‌హెచ్ఒ ఖాదర్‌వలీ, కౌన్సిలర్ షేక్ షకిలా బేగం, మెప్మా సిఇఒ నర్మద, సచివలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గోన్నారు.

## వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి



**వింజమూరు ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీలోని మాధవనగర్‌లో నీడ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని నీడ స్వచ్ఛందసంస్థ చైర్మెన్, కాలనీలవాసులు బుధవారం సర్పంచ్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. బుధవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో సుధాకర్ తదితరులు వెళ్ళి తమ గ్రామంలో ఫ్లోరిన్ అధికంగా ఉన్నందున దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతి నిరాకరించవద్దంటూ చేతులు జోడించి ప్రాధేయపడ్డారు. పంచాయతీ పరిధిలో ఇప్పటికే 3వాటర్‌ప్లాంట్లు ఉన్నాయని తమ గ్రామంలో ఏర్పాటు చేసుకునే ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వకుండా మిగిలిన వాటికి అనుమతులు లేకపోయినా ఏమీ అనలేదని కేవలం తాము దళితులమని కులవివక్ష చూపుతూ ఈ అత్యవసర సమావేశం నిర్వహించి పంచాయతీ తీర్మానం ఇవ్వకుండా సరైంది కాదని తమ ప్రాంతంలో అనేకమంది అనారోగ్యంతో అలమటిస్తున్నారని కావున ప్లాంట్ నిర్మాణానికి అనుమతించాలని వారు కోరారు.

## గుర్రం జాషువా కాంస్య విగ్రహ ఆవిష్కరణకు వేలాదిమంది తరలిరండి



**ఉలవపాడు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** గుర్రం జాషువా సాహిత్య సంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో జాషువా కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవం, జాషువా సాహిత్య భేరి మహాసభకు 9వ తేదీ ఒంగోలు నడిబొడ్డున సాయంత్రం 4గంటలకు ఆవిష్కరింపడుతుందని ఈ సందర్భంగా కన్వీనర్ రావినూతన ఏసు బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఉసురుపాడు బ్రహ్మయ్య మాదిగ, కలెక్టర్ ఐఎఎస్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివా స్‌రెడ్డి, ఆత్మీయ అతిధులు, మెరుగు నాగార్జున, సాంఘీక సంక్షేమశాఖ మంత్రివర్యులు ,డాక్టర్ మున్సి పల్ శాఖ అదిములపు సురూష్, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు మేయర్ గంగాడ సుజా త, కాకుమను రాజేశేఖర్ చైర్మన్, కొమ్మూరి కనకరావు, పాడిబండ్ల ఆనంద్ ప్రసిద్ధ రచయిత , బొట్లరామా రావు, రవికుమార్, విజయరాఘవరావు, ప్రముఖ వైద్యులు పానుగంటి శాలం మాదిగ,, లక్ష్మయ్య, సలహాదారులు జాషువా, సేవా సంస్కృతి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

## డొంక ఆక్రమణ



**ఉలవపాడు, ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కరేడు గ్రామ మేజర్ పంచాయతీ పరిధిలోని ఆదిఆంధ్ర కాలనీ(మాదిగపల్లె) వాసులు కాలనీకి ఉత్తరం వైపున గ్రామకంతం భూమి గుండాకాలనీలో ఎవరైనా చనిపోతే కుల సాంప్రదాయం ప్రకారం కర్మకాండలు చేసుకొనుటకు అనాదిగా కొన్ని తరాల నుండి ఆ దారి గుండా వెళ్లి కర్మకాండలు జరిపే వాళ్లమి కానీ ప్రస్తుతం ఆ డొంకను కొంతమంది ఆక్రమించి కబ్జా చేసి ఇటువేపు వెళ్లడానికి వీలులేందటూ బెదిరిస్తున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ డొంక నుండి వెళ్లి కర్మ కాండలు చేసుకోనివ్వకపోతే గ్రామంలో చాలా ఇబ్బందులు ఏర్పడతాయని కుల సంప్రదాయం ప్రకారం జరగవలసిన అన్ని కార్యక్రమాలు చేసుకొనుటకు అవకాశం లేకుండా పోతోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం వారు పేదల కోసం మరుగుదొడ్లు నిర్మిస్తే దానిని ఓరుగంటి రెడ్డి కులమునకు జెసిబి సాయంతో దానిని కూల్చివేసి ట్రాక్టర్లతో మట్టిని తోలి ఆటస్థలంకోసం వినియోగించటం జరుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులు దాని విషయం తెలిసినా కూడా పట్టిచుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు వాపోయారు. మారు కర్మకాండలు చేసుకునేందుకు వీలుగా దారి ఏర్పాటు చేసి డొంకను ఆక్రమించుకున్న వారిపై, ప్రభుత్వానికి సబంధించిన మరుగుదొడ్డిని కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## పాఠశాలలకు నులిపురుగుల మందుల పంపిణీ

**కొడవలూరు ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** విద్యతో పాటు పిల్లలకు ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న జాగ్రత్తలలో భాగంగా ఈ నెల 10వతేది జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా కొడవలూరు మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిడివో ప్రద్యుమ్నకుమార్ ఆధ్వర్యంలో అల్‌బెండ్‌జోల్ మాత్రలను మండలంలోని 96 పాఠశాలలకు నమోదు ప్రకారం 7654 గాను 8022 పంపిణీ చేయటం జరిగిందని అయన తెలిపారు. ఇందు అంగన్వాడీ మరియు టెన్త్ ప్లస్ కూడా ఉన్నాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వసంతకుమారి, ఎంఇఓ-2, ఇవోపిఆర్‌డీ వి. డేవిడ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికలపై పోలీసులు అవగాహన సదస్సు

**దుత్తలూరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త** దుత్తలూరు మండలంలోని తెడ్డు గ్రామంలో పోలీసులు ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉమాశంకర్ మాట్లాడుతూ రెండు నెలల్లో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలకు పాల్పడవద్దని ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో ప్రశాంతంగా ప్రజలు ఓటుహక్కు వినియోగించుకోవడానికి పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటిని తక్షణమే అందిస్తాడు



**నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి రాగానే స్వచ్ఛమైన తాగునీటిని నారాయణ అందిస్తాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. బుధవారం నగరంలోని 40వ డివిజను పరిధిలోని కొనేటిమిట్ట, శివాలయం సెంటర్ తదితర ప్రాంతాల్లో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా ఈసారి ఓటుం నారాయణకే వేసి గెలిపిస్తామని చెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నారాయణ సంగం నుండి నగరానికి తాగునీటి పైపులైను వేయించారని ఆమె గుర్తుచేశారు. ఆ సమయంలో ఎన్నికలకోడ్ రావడంతో ఈ ప్రభుత్వం ఆపనులను ఆపేసిందన్నారు. అలాగే ప్రతి పేదవాడికి ఇల్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తిచేయడమే నారాయణ లక్ష్యంగా పెట్టుకున్నారన్నాడు. అధికారంలోకి రాగానే వాటిని సాకారం చేస్తాడని ఆమె చెప్పింది. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల సృష్టికర్తలు వైసీపీ నేతలే

**నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గంలో దొంగ ఓట్ల సృష్టికర్తలు వైసీపీ నేతలేనని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆరోపించాడు. బుధవారం నగరంలోని 16వ డివిజ నులో నారాయణ బాబు ష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతల ప్రోద్భలంతోనే దొంగ ఓట్ల చేర్చానని, బిఎల్‌వో, అందుకు కారుకులైన ప్రతి ఒక్కరిని కోర్టు మెట్లు ఎక్కిస్తానని హెచ్చరించాడు. నగరంలో మిగిలిపోయిన 15శాతం పనులను సైతం పూర్తి చేయలేని చేతకానిదద్దమ్మ ప్రభుత్వం ఏదైనాఉందంటే అది ఒక్క వైసీపీ ప్రభుత్వమేనని ఆయన విమర్శించాడు. తాను అధికారంలోకి రాగానే ఖచ్చితంగా మిగిలిన పనులను పూర్తిచేస్తానని పొంగూరు హామీ ఇచ్చాడు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతానన్నాడు. ఓటర్ వెరిఫికేషన్‌ను కలెక్టర్, కమిషనర్లు బీఎల్‌వోల ద్వారా చేయిస్తున్నారన్నారు. నగరంలో 248 బూత్‌లు ఉన్నాయని, వాటికి 248మంది బూత్ లెవల్ ఏజెంట్లు ఉన్నారన్నారు. ఏడాది నుంచి ఇంత పకడ్బందీగా సర్వేచేస్తున్నా ఇంకా తప్పులను సరిదిద్దకపోవడం దారుణ మన్నాడు. ఏమి చేసినా తుదిజాబితాలో కూడా ఇంకా దొంగ ఓట్లు ఉన్నాయని, వైసీపీ నేతల మాటలువిని కిందిస్థాయి ఉద్యోగులు ఇబ్బందులకు గురికావొద్దని ఆయన హెచ్చరించాడు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, పెనుబర్తి సాయిరాం, మస్తానయ్య, మురళిమోహన్,



కేవీ రెడ్డి, హనీఫ్, సాయిప్రసాద్, త్రినాథ్, కృష్ణ, శాంతమ్మ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల చూపు టీడీపీ వైపు



**నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర ప్రజలంతా టీడీపీ చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నాడు. బుధవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 29, 30 డివిజన్లకు చెందిన నేతలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఇంకా ఎంతోమంది టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీధర్‌రెడ్డి తెలిపాడు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి తగుప్రాధాన్యతను ఇస్తామన్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు, వడ్లమూరి రమేష్‌చౌదరి, మన్నేపల్లి రఘు, కనపర్తి గంగాధర్, గుద్దేటి చెంచయ్య, కూకటి హరిబాబు, యానాదయ్య, జిలాని, దస్తగిరి, వేలు, గీతాకృష్ణ, నాగేంద్ర, అశోక్, నవీన్‌రెడ్డి, ఒబుల్‌రాజు, మస్తాన్, కొండయ్య, విజయకుమారి, అబీదాసుల్తానా, ధనకోటి, గుద్దేటి భాస్కర్, వంశీకృష్ణ, విగ్నేశ్వరరావు, ఖాదర్‌బాషా, జహీర్, కరిముల్లా, కామాలుద్దీన్, రఫీ, ప్రసాద్‌నాయుడు. డిల్లీ, నాగేశ్వరరావు, రెహ్మత్, వాసు, ఝూన్సీ, కాలేషా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్స్‌లో నారాయణ విద్యార్థుల విజయధుంధుబి



**నెలూ ్లరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త-విద్య** జెఇఇ మెయిన్స్-2024 పరీక్షల్లో నగరంలోని స్థానిక నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు విజయధుంధుబి మెగించారు. జాతీయస్థాయిలో మెదటి విడతలో నిర్వహించిన జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాల కీను బుధవారం ఎన్‌టిఏ విడుదల చేసింది. ఈ ఫలితాల్లో నగరంలోని నారా యణ శాఖ విద్యార్థి షేక్.సూరజ్ 300 మార్కులకు గానూ 300 మార్కులు సాదించి రికార్డును బద్దలు కొట్టాడు. అలాగే బి.రితేష్‌రెడ్డి 231, ఎ.శ్రీనికేష్ 280, వి.విష్ణుసిద్దు 262, జి.సు బ్రహ్ మణ్య కళ్యాణ్‌రా మ్ 252, జె.చరితసాయి సుష్మ 251, మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా హరనాదపురంలోని స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థల జిఎం మేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 6 నుండి 10వ తరకు తమ సిఓ పాఠశాలలో అనంతరం ఇంటర్ బ్రహ్మదేవిలోని సిఓ క్యాంపస్ నందు శిక్షణ పొందటం జరిగిందన్నారు. తమ సంస్థల్లోని మైక్రో షెడ్యూల్, బోధనా పద్ధతులు, మెటీరియల్, పరీక్షా విధానాల వల్లే ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించటం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణచైతన్యలో నూతన విద్యావిదానంపై అవగాహన సదస్సు



**నెల్లూరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యా ర్థులకు నూతన విద్యావిధానం, విద్యార్థులు భవిష్యత్‌లో ఎదుర్కొవాల్సిన అంశాలు వాటిని అధిగమిం చేం దుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రా ష్ట్ర హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ఆచార్య కే.రామ్‌మోహన్ పాల్గొని మాట్లాడారు. ఎన్ఇపి 2020లో కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిదానంలో భాగంగా నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ విధానంలో విద్యార్థులకు 10 నెలల ఇంటర్న్‌షిప్ ఉంటుందని, బిఎ, బికాం, బిఎస్సీ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ట్రైనింగ్ నర్వహించటం జరుగుతుందన్నారు. అలాగే కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు సమాజంపై అవగాహన కలి ్పంచటనున్నామన్నారు. అలాగే తమ కౌన్సిల్ అనేక ఎన్ఎంసి కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకుని విద్యార్థులకు ఆఖరి సంవత్సరంలో ఉద్యోగాలకు సంభందించిన శిక్షణ ఇపి ్ంచి కోర్సు పూర్తి అయిన వెంటనే ఉద్యోగాలు సాధించేలా చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. నూతన విద్యా విదానం ద్వారి విద్యార్థులు ఉద్యోగులుగా మారాలా, లేదా సొంత వ్యాపారాలు, కంపెనీలు స్థాపించాలా అనేది వారికే అర్థమేయ్యేలా చేయటం జరుగుతుందన్నారు. దేశంలో 18నుండి 23శాతం యువత మాత్రమే ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, ఈ సంఖ్య మనరాష్ట్రంలో 36శాతంగా ఉందన్నారు. రాబోయే సవాళ్లను విద్యార్థులు ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్‌వి.కృష్ణారెడ్డి మాట్లాడుతు ఆచార్య రామ్‌మోహన్ నూతన విద్యా సంస్క రణలకు మూల వ్యక్తి అని కొనియాడారు. ఎదిగే కొద్ది ఒదిగి ఉంటే తత్వం ఆయనదన్నారు. తమ విద్యాసంస్థల్లో నూతన విద్యావిధానం ప్రకారం విద్యా వ్యవస్థను నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే విద్యార్థులు కోర్సు పూర్తిచేసే లోపే ఉద్యోగులుగా ఎంపిక అవుతున్నా రన్నారు. అనంతరం విద్యాసంస్థల నిర్వాహకులు ఆచార్య రామమోహన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ బి.సుధారాణి, అడ్మిన్‌డీన్ సి.రామాంజనేయులురెడ్డి, ప్రిన్సిపాల్ యూ.నాగయ్య, అధ్యా పకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వస్తే నిరుద్యోగ సమస్య ఉండదు



**నెల్లూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నాడు. బుధవారం నగరంలోని 52వ డివిజనులోని ముస్లింవీధిలో బాబుష్యూ రిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో అజీజ్ పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ టీడీపీ చేసిన, చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను వివరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నారాయణని గెలిపించాలని కోరాడు. మీబిడ్డలు ఉద్యో గాల కోసం ఇతర ప్రాంతాలకు తరలివెళ్ళాల్సిన అవసరం ఉండదన్నాడు. ఆంధ్రరాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్ గా మార్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నాడు. చంద్రబాబు పాలన వస్తేనే ప్రజల జీవితాలు మబారుతా యని, వైసీపీకి మరో అవకాశం ఇస్తే ఆంధ్రా ప్రజల జీవితం అంధకార బంధురం అయిపోతుందన్నాడు. ఇప్పటికే జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని కల్లబొల్లి మాటలతో మరలా ఆయన మీవద్దకు వస్తున్నాడని, అప్రమత్తంగా ప్రజలు ఓటువేయాలన్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి షేక్ కరిముల్లా, ఇక్బాల్, యశ్రబ్, రియాజ్, వెంకయ్యయాదవ్, సుధీర్, చోటు, షాహీనా, పాషామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త నాల్గో విడత వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా నెలూ ్లరు నగరంలోని మైపాడు గేటు సెంటర్ వద్ద ఉన్న కేపీఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎండీ ఖలీల్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని 2445 సహాయక సంఘాలలోని 24,450 మంది గ్రూపు సభ్యులకు రూ.19.73 కోట్ల చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ముందుగా వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లాలో పార్టీలకు అతీతంగా వేలాది మందికి లబ్ది చేకూరుతోందని, చరిత్రలో ఇప్పటివరకు ఎవరు ఇటువంటి కార్యక్రమాలు చేసిన సందర్భాలు లేవని, ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర నియోజకవర్గ కార్పొరేటర్లు, పలు బీసీ కార్పొరేషన్ చైర్‌పర్సన్లు, వైసీపీ నాయకులు, మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

